తేది : .06.2017

నెం. G1/3868/2017

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యూ శాఖ

ఫారం 6 – ప్రాథమిక నోటిఫికేషన్

(చట్టం 30/2013 లోని సెక్షన్ 11( 1 ) లోని సబ్ రూల్ 1 రూల్ 19 ప్రకారం)

మరియు

(యాక్ట్ నెం . 21 / 2017 తెలంగాణ ప్రభుత్వం ప్రకారం )

ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, ఐ. బి. డివిజన్, నల్లగొండ గారి రిక్విజిషన్ ప్రకారము తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు ఈ దిగువ షెడ్యూలు లో నిర్దిష్టపరచిన నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలము మరియు అగమోత్కూర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము ఎక. 1.28 గుంటలు భూమి ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా చిన్న పాలేరు నది మీద పికప్ వేర్ నిర్మాణము కొరకు అవసరమైనదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11( 1 ) అనుసరించి భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (నెం . 30/2013) లోని సెక్షన్ 6 (2) మరియు సెక్షన్ 10 (4) ననుసరించి మినహాయించిన పరిధిలో ఉన్నందున చాప్టర్ 2 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు ఛాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ అంశములు వర్తించవు.

ప్రభుత్వ ఉత్తర్వు నెం.19, రెవెన్యూ (జెఏ మరియు ఎల్ఏ) శాఖ తేది.11.02.2015 ద్వారా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్, నల్లగొండ గారు నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినారు.

తెలంగాణ ప్రభుత్వం యాక్ట్ నెం . 21 / 2017 సెక్షన్ 1( 1 ) తెలంగాణ ప్రభుత్వం సవరించిన యాక్ట్ 2016 ) క్రమం ప్రిన్సిపల్ యాక్ట్ లోని చాప్టర్ -2, చాప్టర్ -3 లను మరియు సెక్షన్ 10ఎ ను మినహాయిస్తూ చాప్టర్ -3 ( ఎ ) ను పొందుపరిచిన క్రమం మరియు అదనముగా పొందు పరిచిన సెక్షను-23 ఎ క్రమం మరియు ప్రిన్సిపల్ యాక్ట్ లోని చాప్టర్ -4 కు , సెక్షన్ -31కు, సెక్షన్ 33 కు వరుస క్రమములో తెలంగాణ ప్రభుత్వం జతచేసిన చాప్టర్ -4ఎ, 31ఎ, 33 ఎ క్రమమున ఇట్టి నోటిఫికేషన్ జారీ చేయబడినది.

అదే విధముగా ప్రిన్సిపల్ యాక్ట్ లోని సెక్షన్ 46 సబ్ సెక్షన్-6, సెక్షన్-87, సెక్షన్-101మరియు సెక్షన్-109 లను వరుస క్రమములో తెలంగాణ ప్రభుత్వం సవరించిన యాక్ట్ నెం . 21 / 2017 లోని సెక్షన్- 9, 10, 11 మరియు 12 ప్రకారం ఈ ప్రాజెక్టుకు క్రింద నల్లగొండ జిల్లాలో మాడ్గులపల్లి మండలము మరియు అగమోత్కూర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము ఎక. 1.28 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

| షెడ్యూలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రామము :అగమోత్కూర్ | | | | | మండలము : మాడ్గులపల్లి | జిల్లా : నల్లగొండ | | |
| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | యాజమాన్యపు రకము | భూమి రకము | సేకరించబడు భూమి | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | | చెట్లు | నిర్మాణములు |
| | | | | | పట్టాదారు పేరు | అనుభవదారుని పేరు | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 48 | పట్టా | మెట్ట | 1.28 | మిర్యాల మధుసూదన్ తండ్రి జానకిరాములు | మిర్యాల మధుసూదన్ తండ్రి జానకిరాములు | 7- టేకు | 1-బోరు |
| | | పూర్తి విస్తీర్ణం | | **1.28** | | | | |

ఇట్టి ప్రకటన భూ సేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్దరణ చట్టం, 2013 ( నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

Scanned by CamScanner

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూ సేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, మిర్యాలగూడ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, మిర్యాలగూడ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశంలోకి ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూ సేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, మిర్యాలగూడ గార్లకు లిఖిత పూర్వకముగా తెలియజేయ వలసి యున్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైన అభ్యంతరములున్న యెడల ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

| | | |
|---|---|---|
| రెవిన్యూ డివిజనల్ అధికారి,<br>మిర్యాలగూడ | జాయింట్ కలెక్టరు,<br>నల్లగొండ | జిల్లా కలెక్టరు,<br>నల్లగొండ |

Scanned by CamScanner